క్లుప్తంగా

అండగా ఉంటా..

జఫర్‌గఢ్: బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని తిడుగు, జఫర్‌గఢ్, వడ్డెగూడెం, సూరారం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వాసం మల్లికాంబ, సంగా లక్ష్మీనారాయణ, ఎండీ సికిందర్, ఉద్దేమారి వెంకటస్వామి, కూన వెంకటయ్య కుటుంబాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ బృందంతో కలసి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సాయాన్ని అందించారు. సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, రాజేష్‌నాయక్, మోహన్‌రావు, శ్రీనివాస్, అయోధ్య, గండి రమేష్, యాదగిరి, నర్సింగం పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు



చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో బుధవారం ఆలయ అభివృద్ధి చైర్మన్, మాజీ సర్పంచ్ సాదం వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆలయాలకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీటీసీ సాదం నర్సింహులు, ఉప సర్పంచ్ సాదం రవి, జక్కుల రాజయ్య, కర్ర మల్లారెడ్డి, కొరిపెల్లి మల్లారెడ్డి, సాదం బీమయ్య, పోలు వెంకట్, డాక్టర్ బత్తిని వెంకట్రాజం, మాజీ సర్పంచ్ చేరాలు, సంగి రాజు, పుట్ట కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డిపై ఫిర్యాదు



జనగామ రూరల్ : బీఆర్‌ఎస్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బసుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు నోరు అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు శేఖర్, ప్రభాకర్, రమేష్, కమలాకర ప్రకాష్, రఘు, ముజ్జు, అశోక్, అరవింద్, నాగరాజ్, సిద్ధార్థ, ఫజల్, ఉదయ్, రాజు, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఆర్టీసీ బస్‌పాస్‌లను ఉచితంగా అందించినట్లు బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేటలో పలువురు విద్యార్థులకు బస్ పాస్‌లను అందించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 200మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు గద్ద రాజు, బంగారు మహేష్, జూకంటి గణేష్, ఆర్టీసీ సిబ్బంది జ్యోతి, బైరయ్య పాల్గొన్నారు.

పేదల పక్షపాతి మోదీ

బచ్చన్నపేట: ప్రధాని మోదీ పేదల పక్షపాతి అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పీఎం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని సాల్వాపూర్‌లో బేజాడీ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, ఆట వస్తువులను బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ గ్యాస్ సిలెండర్‌పై ధరను రూ.200 తగ్గించి పేదలకు బాసటగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలకు నిధులను కేంద్ర నిధులను మంజూరీ చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, జూకంటి గణేష్, దొంతుల చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగేష్, రాంబాబు, భాస్కర్, వెంకటేష్, బాలు, సాయితేజ, మల్లేశం, కనుకయ్య, కృష్ణ, సింగరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'రక్షా'బంధన్

బచ్చన్నపేటలో..



లింగాలఘణపురంలో..



చిల్పూరు: బాలురకు రాఖీ కడుతున్న బాలికలు



రక్త సంబంధానికి ప్రతీకగా.. అనుబంధాలకు ఆనవాళ్లుగా తరతరాలుగా జరుపుకుంటున్న వేడుక రక్షాబంధన్. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు రాఖీ కట్టేందుకు తల్లిగారింటికి చేరుకుంటారు. తమ సోదరులుకు రాఖీ కట్టి ఎల్లప్పుడు తమకు రక్షగా ఉంటూ.. ఆనందంగా జీవించాలని దీవిస్తారు. అయితే నేడు రాఖీ పండుగ నేపథ్యంలో పలు విద్యాసంస్థల్లో బుధవారం ముందస్తుగా వేడుకలను నిర్వహించారు. ఇదిలా ఉండగా.. రాఖీల కొనుగోళ్లతో షాపుల వద్ద మహిళలు, ఆడపడుచుల సందడి నెలకొంది.



బచ్చన్నపేటలో రాఖీలను కొనుగోలు చేస్తున్న మహిళలు

పాఠశాలల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు

బచ్చన్నపేట: మండలంలోని వివిధ పాఠశాలల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లను పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సోదరభావం పెంపొందించేందుకే రాఖీ వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

పీవీఆర్ పాఠశాలలో..

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి పీవీఆర్ పాఠశాలలో బుధవారం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం అనేక సంప్రదాయాలకు నిలయమని, రాఖీ పండుగ సోదర భావాన్ని, ప్రేమను పెంచుతుందని వివరించారు. పాఠశాలలో చిన్నారులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని సోదరీసోదరభావాన్ని పెంచుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ శ్రీలతరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో..

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వందేమాతరం ఫౌండేషన్ టీచర్ దార అరుణ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక రక్షాబంధన్ వేడుక నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం కేతిడి నర్సింహారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు సోదరసోదరీమణుల్లా కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలికలతో బాలురుకు రాఖీలు కట్టించారు. సమావేశంలో వంచ చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారావు, ప్రకాష్, మూల లక్ష్మి, రోజ, వనజరాణి, మూర్తి, దార అశోక్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యకే టికెట్ ఇవ్వాలని బైక్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న యూత్ నాయకులు

లింగాలఘణపురం: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా డాక్టర్ తాటికొండ రాజయ్యకే అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం రాజన్న యువసేన, బీఆర్‌ఎస్ యూత్ ఆధ్వర్యంలో నెల్లుట్ల నుంచి భ్రమరాంభ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భ్రమరాంభ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజన్న యువసేన జిల్లా అధ్యక్షుడు రాకేశ్‌గౌడ్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్‌లు మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా కష్టసుఖాల్లో పాలుపంచుకొనే ఎమ్మెల్యే రాజయ్యకే బీఆర్‌ఎస్ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు నెల్లుట్ల వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేశారు. రాజన్న యువసేన మండల అధ్యక్షుడు నల్ల రాహుల్, విజయ్, విల్సన్, సుధీర్, కమలాకర్, బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గట్టగల్ల శ్రీహరి, నాయకులు రాజు, కనకరాజు, రాజ్‌కుమార్, మనోజ్ పాల్గొన్నారు.

'పల్లా'ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



రాజేశ్వర్‌రెడ్డితో బీఆర్‌ఎస్ నేతలు

జనగామ రూరల్: రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బుధవారం జనగామ బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వంకంగా కలిశారు. ఆయనను కలిసిన వారిలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎంపీపీ మేకల కళింగ రాజు, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, మధు, కౌన్సిలర్ దయాకర్ ఉన్నారు.

దారి వివాదంపై విచారణ

రఘునాథపల్లి: మండల కేంద్రంలో మహాదేవ స్వామి ఆలయానికి జాతీయ రహదారి నుంచి వెళ్లే రోడ్డును సర్పంచ్ పోకల శివకుమార్ కబ్జా చేశాడని దళితుల ఆరోపణలు, వారిపై కేసులు నమోదు, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం వరంగల్ స్పెషల్‌బ్రాంచ్ (ఎస్‌బీ) అధికారులు విచారణ చేపట్టారు. వివాద స్థలం నుంచి ఆలయం వరకు మట్టి రోడ్డు పోసిన ఘటనలో ఐదుగురు దళితులపై కేసులు నమోదైన విషయం విధితమే. అయితే తమపై అకారణంగా కేసులు నమోదు చేశారని దళితులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీపీ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఎస్‌బీ సీఐ సాయిరమణ, ఎస్సై శ్రీకాంత్‌లు రఘునాథపల్లిలో విచారణ చేపట్టారు. జాతీయ రహదారి నుంచి ఆలయానికి గతంలో దారి ఉందా.. లేదా.. అని స్థానికుల నుంచి ఎస్‌బీ అధికారులు వివరాలు నమోదు చేసుకొని వెళ్లారు.

మొక్కలను రక్షించాలి



ఆలింపూర్‌లో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో నాటిన మొక్కలను రక్షించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ఆలింపూర్‌లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా ఈజీఎస్ కూలీల చేత మొక్కలను నాటించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేయించాలన్నారు. వన నర్సరీల్లో అవసరమున్న అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉన్నామని అవసరమున్న వారు వాటిని తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేవతి, కారోబార్ మురళి పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని కలిసిన ఎంపీపీలు



కడియం శ్రీహరితో ఎంపీపీ జయశ్రీ



చిల్పూరు: కడియంతో ఎంపీపీ సరిత దంపతులు

లింగాలఘణపురం/చిల్పూరు: ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని లింగాలఘనపురం, చిల్పూరు ఎంపీపీలు బుధవారం వేర్వేరుగా కలిశారు. హనుమకొండలోని ఆయన నివాసంలో బుధవారం రాత్రి ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో కలిసి పని చేస్తామని చెప్పారు. వీరితో పాటు రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు వంచ మనోహర్‌రెడ్డి ఉన్నారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే రాజయ్య వర్గంగా భావించిన ఎంపీపీ జయశ్రీ బుధవారం కడియం శ్రీహరిని కలువడంతో మండలంలో ఎమ్మెల్యే వర్గీయులు ఎవరు లేకుండా పోయారనే చర్చమొదలైంది. అయితే ఉదయం ఎమ్మెల్యే రాజయ్యతో ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ జయశ్రీ సాయంత్రం కడియంను కలవడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. చిల్పూరు ఎంపీపీ దంపతులు బొమ్మిశెట్టి సరితబాలరాజు బుధవారం సాయంత్రం కడియం శ్రీహరిని కలిసి బీఆర్‌ఎస్‌పార్టీ గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, దామోదర్, విజయ్, శ్రీను, షకీల్ ఉన్నారు.

హామీలను మరిచిన ప్రభుత్వం



మాట్లాడుతున్న హరీశ్

జనగామ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీశ్ ఆరోపించారు. బుధవారం పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో పలు సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో ఏఓకు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉంటే రూ.5లక్షలు, నిరుద్యోగ భృతి రూ.3,016 వ్వాలని, ధరణిలో ఉన్న లోపాలను సరి చేయాలని కోరారు. రైతు రుణమాఫీ ఒక లక్ష రూపాయలు వడ్డీతో సహా మాఫీ చేయాలని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని, మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ బ్యాంకులో జమ చేయాలని, గిరిజనులకు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి ఎల్లేష్, సీసా శ్రీధర్, చీకట్ల నవీన్, బాలనర్సయ్య, బైరు బాబు, కనుకరాజ్, సురేష్, గడ్డం కృష్ణ, చోటేమియా, కలీమ్, సన్నీ, రాములు, పరకాల శ్రీను, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, సాగర్, ప్రవీణ్, అరవింద్, గోర్ల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.


ఉపాధి కల్పనకు కృషి



మాట్లాడుతున్న ఉషాదయాకర్

దేవరుప్పుల : మహిళలకు త్వరలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని సీతారాపురంలో సెర్ప్, ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పూర్తిచేసిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు, చీరెలను ఆమె పంపిణీ చేసి, మాట్లాడారు. తెలంగాణలో మహిళల అభ్యున్నతికి మంత్రి దయాకర్‌రావు మోడల్‌గా చేపడుతున్న శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్‌లు రెడ్డిరాజుల రమేష్, వర్రె మధు, బిల్లా అంజమ్మ, చందన, మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, బస్వ మల్లేశం, వెంకన్న, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ బాలక్క మృతి



రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన ఎడ్ల బాలక్క (49) అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. 2002 నుంచి 2007 వరకు టీడీపీ నుంచి గ్రామ ఎంపీటీసీగా, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలిగా పని చేసి ప్రజల మన్ననలు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకునే బాలక్క మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీ నాయకులతో కలిసి రఘునాథపల్లికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంట, జనగామ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, దొమ్మటి సాంబయ్య, వై కుమార్‌గౌడ్, మల్కపురం లక్ష్మయ్య, పుట్ట రజనీకాంత్, ఎంపీటీసీ ఉషారవి, ప్రేమలతారెడ్డి తదితరులు బాలక్కకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

కేంద్రం విద్యావిధానాలు సరైనవి కావు

పాలకుర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావిధానాలు సరైనవి కావని బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోశాల పవన్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర విద్యాలయాలు, సైనిక స్కూళ్లు జిల్లాకు ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపయోగపడే విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

విజయవంతం చేయండి

పాలకుర్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యుడు చిక్కుడు శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు.సీపీఎస్ విధానం మీద స్పష్టత ఇవ్వాలని అన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు హేమలత, వీరమల్ల బాబయ్య, రమేష్, ఇమ్మడి అశోక్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, షరీఫ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి రిమాండ్

తరిగొప్పుల: పత్తిపంటను ధ్వంసం చేసిన ఘటనలో ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేష్ బుధవారం తెలిపారు. మండల కేంద్రం శివారు సర్వే నం.213లోని 25 గుంటల భూమిని నార్సపూర్‌కు చెందిన ఎంగల మల్లేశం తరిగొప్పులకు చెందిన యాటెల్లి సుదర్శనం నుంచి (సుదర్శన్ కూతురు పేరున రిజిస్ట్రేషన్ ఉండగా) 2009లో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నాడు. ఈక్రమంలో దామెర నూతన్ కుమార్, ఎడ్ల నవీన్ ట్రాక్టర్‌తో పంటనను ధ్వంసం చేశారు. దీంతో మల్లేశం పోలీస్‌స్టేషన్లో చేసిన ఫిర్యాదుతో నలుగురిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎడ్ల నవీన్, దామెర నూతన్ కుమార్‌లను బుధవారం కోర్టులో పోలీసులు హాజరు పరచగా నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిల్పూరు: యాదవ సంఘం సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అధ్యక్షుడు ఉప్పరి గణేష్ అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం శ్రీ మంజునాథ యాదవ సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నికలు ఎన్నికల అధికారి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సంఘం మాజీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ప్రకటించారు. అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షుడు కొండ రాజయ్య, కార్యదర్శి గుండెమీది రాజయ్య, కోశాధికారి పెల్లి శ్రీదర్, డైరెక్టర్లు బొమ్మరి రాజు, గాలి సమ్మయ్య, కొండ వెంకటేష్, బొమ్మెర స్వరూప, తొడెంగల సమ్మక్కలతో పాటు కనుకయ్య, ఐలయ్య, సమ్మయ్య, పరుశురాములు, రాజు, గట్టయ్య, కిషన్, కృష్ణంరాజు సురేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బిల్లురాని మీటరు ఇచ్చి కేటగిరీ మార్చారు

దేవరుప్పుల : అక్రమ విద్యుత్ సరఫరా కట్టడీకి చర్యలు చేపట్టే సదరు శాఖ అధికారులు సాంకేతిక లోపంతో ఉన్న మీటరు ఇచ్చి తీరా.. ఏడాది తర్వాత కేటగిరీ మార్చడంతో వినియోగదారుడు లబోదిబమంటున్నాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని పెద్దమడూరుకు చెందిన వినియోగదారుడు పెండెల దశరథ ఏడాది కిందట ఇంటి మీటరు కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోగా మీటరు బిగించారు. నెలకాగానే వాడకం బిల్లు రాకపోవడంతో విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా తర్వాత నెల వస్తుందని చెబుతూ ఏడాది గడిచినా బిల్లింగ్ రశీదు రాలేదు. ఈ నెలలో ఏకంగా కేటగిరీ-1 ఉండాల్సిన మీటరను వ్యాపార దుకాణ సముదాయం కింద కేటగిరీ- 2గా మార్చి బిల్లు చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయమై ఏఈ సుధాకర్‌కు బుధవారం వినతి పత్రం అందజేయగా పరిశీలిస్తామన్నారని బాధితుడు తెలిపాడు.

ఇద్దరికి తీవ్ర గాయాలు



జఫర్‌గఢ్: ఆటో బోల్తా పడిన ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని రేగడితండా గ్రామంలో బుధవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి.. జఫర్‌గడ్ గ్రామం నుంచి ఉదయాన్నే స్టేషన్‌ఘన్‌పూర్‌కు ముగ్గురు ప్రయాణికులతో ఆటో బయలుదేరింది. రేగడితండా వద్ద వేగంగా పశువులను ఢీ కొట్టడంతో ఆటో ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న జఫర్‌గఢ్ గ్రామానికి చెందిన మొట్టక రేణుక, ఈర్ల సోమక్క తీవ్రంగా గాయపడ్డారు. ఈర్ల సోమక్కకు కాలు, చేయి విరగడంతోపాటు నడుముకు తీవ్ర గాయాలు కాగా రేణుక చేయి విరగడంతోపాటు గాయాలయ్యాయి. కాగా, ఈ విషయంపై బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



జనగామ రూరల్: క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడల అధికారి గోపాల్‌రావు ఆధ్వర్యంలో పట్టణ యువతకు క్రీడా పోటీలు నిర్వహించారు. బాక్సింగ్, అథ్లెటిక్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. క్రీడాల్లో రాణించడం వల్ల అనేక అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని అన్నారు. చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి రవీందర్, వ్యవసాయాధికారి వినోద్ కుమార్, డీపీఈఓ విష్ణుప్రియ, ఉపాధ్యాయులు మనోజ్, రమాదేవి, కిషన్, సాంబయ్య, రంజిత్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి తరలిరావాలి

కొడకండ్ల: పాలకుర్తి మండలం వల్మిడిలో సెప్టెంబర్ 4న జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవానికి ప్రతి ఇంటి నుంచి తరలిరావాలని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. బుధవారం ప్రచార రథంలో మండలకేంద్రంలో ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రాలు అందించారు. ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ రాము, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామోజీ, సర్పంచ్, ఎంపీటీసీలు మధుసూదన్, విజయలక్ష్మీ, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ కుమార్‌గౌడ్, విజయమ్మ, రాజిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి ఖర్చులకు చేయూత



బచ్చన్నపేట: బాధిత కుటుంబ సభ్యులు, నాయకులతో ఎమ్మెల్సీ పోచంపల్లి

బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పిడుగు కనుకయ్య కూతురు మానసకు అపెండెక్స్ ఆపరేషన్ కావడంతో ఆస్పత్రి ఖర్చులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి చేయూతనందించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులు కలువగా రూ.40వేలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి, సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, నాయకులు మేకల రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



విరాళం అందజేస్తున్న జెడ్పీటీసీ

లింగాలఘణపురం: జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బుధవారం మండలంలోని కుందారంలో యాదవుల గంగాదేవి ఆలయ నిర్మాణానికి రూ.25వేలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన శాడ యాదమ్మ, పాలమాకుల లక్ష్మమ్మ, దామెర చంద్రయ్య, కొమ్మరాజుల పరశురాములు, పతంగి రామక్క కుటుంబాలను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేల చొప్పున అందజేశారు. ఆయన వెంట నాయకులు నాగేందర్, రాంచందర్, మల్లేశం, నాగరాజు, ఆగరాజు, యాకయ్య, నర్సయ్య, ప్రతాప్‌రెడ్డి, కుమారస్వామి, మహేందర్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అమానుషం

స్టేషన్‌ఘన్‌పూర్: అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోలేరని, అరెస్టులు, నిర్బంధాలు అమానుషమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాళ్లపెల్లి వెంకటస్వామి అన్నారు.చలో సూర్యాపేట కార్యక్రమానికి వెళ్తున్న బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాళ్లపెల్లి వెంకటస్వామి, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్‌ను స్థానిక పోలీసులు బుధవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం స్వయం పూచికత్తుపై మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వ పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల మంత్రి జగదీష్‌రెడ్డితో తిరిగిన జానయ్యయాదవ్‌పై లేని కేసులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన తర్వాత రాత్రికి రాత్రే 76 కేసులు పెట్టడం దారుణమన్నారు. అక్రమ కేసులు, నిర్బంధాలతో భయభ్రాంతులకు గురిచేస్తే బహుజన ఉద్యమం ఆగదన్నారు.